క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : పట్టణ కేంద్రంలో అభినయ కళా సమితి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దొంతోజు సతీష్, ఎండీ.జాని, ప్రధాన కార్యదర్శి బుంగపట్ల యాకయ్య, సహాయ కార్యదర్శి గుంటి దేవా, కార్యదర్శులుగా నక్క శంకర్, డి.ఉపేంద్రాచారి, కోశాధికారిగా గూడ గణేష్, ప్రచార కార్యదర్శిగా డి.శ్రీనివాసాచారి, గౌరవ సలహాదారులుగా గుర్రం లక్ష్మినర్సింహ రెడ్డి, ఎస్ఎస్.చారి, డీఎస్.గౌడ్‌ను ఎన్నుకున్నారు.

జీఎన్ సాయిబాబాకు నివాళి



సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యువకులు

భువనగిరిటౌన్ : భువనగిరిలో ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు ఆయన అభిమానులు ఆదివారం భువనగిరిలో ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాల దయాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బొల్ల బాలమణికి..

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన బొల్ల బాలమణి ఇటీవల మృతి చెందింది. ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఏలే చంద్రశేఖర్, తదితరులు ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నూతి రమేష్ , వాకిటి అనంత, తుమ్మల యుగంధర్ రెడ్డి, కంకల కిష్టయ్య, పలుసం సతీష్,దంతూరి సత్తయ్య ,రాచకొండ కృష్ణ, శివ, మాటూరు పెద్ద కిట్టు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

భువనగిరి రూరల్: దసరా పండుగ సందర్భంగా శనివారం మండలంలోని నమాత్‌పల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి మాజీ సర్పంచ్ దుస్తులు పంపిణీ చేశారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు: మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరాములు కనకయ్య ఇటీవల మృతిచెందగా.. ఆదివారం మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, బీఆర్ఎస్ నాయకులు కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు . అదే విధంగా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్ రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, మల్లేష్, చినసోమన్న, నరేందర్, వెంకన్న పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, సీఈఓ బాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని, కొనుగో లు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శశాంక్‌కు సన్మానం

గుండాల : స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బసవ సాయి శశాంక్‌ను ఆదివారం పలువురు సన్మానించారు. కార్యక్రమంలో గవ్వల మల్లేష్, అమరేందర్, పాండుతో పాటు బసవలింగం తదితరులు పాల్గొన్నారు.


ఎల్ఈడీ లైట్లు అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం , అనాజీపురం, పచ్చర్ల బోడు తండా, రెడ్డి నాయక్ తండా, పెంచికల్ పహాడ్ గ్రామ పంచాయతీలకు ఆదివారం ఎంపీ నిధులతో మంజూరైన ఎల్ఈడీ లైట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంకర్ బాబు, పాల్గొన్నారు.


ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్

- చందుపట్లలో శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంక్
- ఇప్పటికీ ట్యాంక్ నుంచే గ్రామానికి నీటి సరఫరా
- ఎప్పుడు కూలుతుందోనని స్థానికుల భయాందోళన

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో బీసీ కాలనీలో 30ఏళ్ల క్రితం నిర్మించిన ఓవర్‌హెడ్ మంచినీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉంది. ట్యాంక్ పిల్లర్లు, పైభాగం పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలాయి. అయినప్పటికీ ఈ ట్యాంక్ ద్వారానే ఇప్పటికీ మిషన్ బగీరథ నీటితో పాటు గ్రామంలో ఉన్న నాలుగు బోర్ల నుంచి వచ్చే నీటి ట్యాంక్‌కు ఎక్కించి గ్రామానికి సరఫరా చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న ట్యాంక్‌ను నిత్యం నీటితో నింపుతున్నందున ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయ పడుతున్నారన్నారు. ఇళ్ల మధ్యలో ట్యాంక్ నుంచి అప్పుడప్పుడు పెచ్చులూడి కింద పడుతున్నాయని ట్యాంక్ కూలిపోతే భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. శిథిలావస్థకు చేరిన ట్యాంక్‌ను తొలగించి నూతన ట్యాంక్‌ను నిర్మించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌ను తొలగించి నూతన ట్యాంక్‌ను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్



చువ్వలు తేలిన ట్యాంక్ పైభాగం



నూతన ట్యాంక్ నిర్మించాలి



చందుపట్ల బీసీ కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. గ్రామానికి ఈ ట్యాంకు నుంచే మంచినీటి సరఫరా అవుతుంది. కూలే దశలో ఉన్న ఈ ట్యాంకును తొలగించి నూతన ట్యాంకు నిర్మించాలని కోరుతున్నాం.

– చిన్నం శ్రీనివాస్, మాజీ సర్పంచ్, చందుపట్ల

భయపడాల్సి వస్తోంది



శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న ట్యాంకు ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడాల్సి వస్తోంది. ట్యాంకు నుంచి నిత్యం పెచ్చులూడి కిందపడుతున్నాయి. పెచ్చులూడి కిందపడడంతో చిన్నారులకు గాయాలైన సంఘటనలున్నాయి. ట్యాంకును తొలగించి నూతన ట్యాంకు నిర్మించాలి.

– జమ్ముల రమేష్, చందుపట్ల

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును నిలిపివేయాలని వినతి



ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు

రామన్నపేట: రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు ఆదివారం నకిరేకల్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. డ్రైపోర్టు పేరుతో భూములు కొనుగోలు చేసి సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల పది గ్రామాల ఉనికి ప్రశ్నార్థకవుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. తాము ప్రజల వైపే నిలబడతామని, ప్రజాభిప్రాయ సేకరణలో పరిశ్రమ ఏర్పాటును ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, వివిధ పార్టీల నాయకులు మేక అశోక్‌రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఊట్కూరి నర్సింహ, బొడ్డుపల్లి వెంకటేశం, మీర్జా ఫజల్‌బేగ్, గుర్జాల అంజిరెడ్డి, పూస బాలనర్సింహ, మామిడి వెంకట్‌రెడ్డి, ఎండీ జమీరొద్దీన్, నాజర్, ఎండీ అక్రం, బావండ్లపల్లి బాలరాజు, ఎర్ర రమేష్, శేఖర్, గోపగోని సహదేవ్ పాల్గొన్నారు.

యువత లక్ష్య సాధనకు కృషి చేయాలి



ఉద్యోగాలు పొందిన వారిని సన్మానిస్తున్న ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

రామన్నపేట: యువత తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషిచేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గంగుల రాంరెడ్డి అన్నారు. ఆదివారం రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సుర్వి శ్రీలేఖ, ముత్యాల నవ్యతో పాటు ఉద్యోగ విరమణ పొందిన భోగోజు భాస్కరాచారిని ఎంప్లాయీస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అసోషియేషన్ గౌరవ సలహాదారులు నోముల నర్సయ్య, నాగటి సోములు, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, కోశాధికారి సుర్వి శ్రీనివాస్, నాగటి ఉపేందర్, ఆవుల ఎల్లయ్య, ముత్యాల రవి, దొంతరబోయిన దైవాదీనం, వెంకటేశం, ఆవుల విష్ణు, ముత్యాల మహేష్ పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



భూదాన్‌పోచంపల్లి: దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని ఆర్బీనగర్, నల్లగొండ చౌరస్తా, ఎల్‌బీనగర్, హన్మాన్‌వాడ, అర్బన్‌కాలనీ, రాంనగర్‌లో నెలకొల్పిన దుర్గామాత శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో నెలకొల్పిన దుర్గమాతల వద్ద ఎమ్మెల్యే కుమార్తె కీర్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బొడ్రాయి వద్ద నెలకొల్పిన దుర్గాదేవి వద్ద దుర్గామాత అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో కొప్పుల శ్రీధర్ రెడ్డి, ఉష, మాన్యపు రాజు, గీతాంజలి, శివశంకర్, అఖిల, అంబటి నవీన్, రవి, నవీన్, వెంకన్న, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలో దుర్గామాత శోభాయాత్రను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రఘునాథపురం, రాజాపేట, రేణికుంట, బొందుగుల, నెమిల, దూదివెంకటాపురం తదితర గ్రామాల్లో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాలను ప్రత్యేక వాహనంపై పూలు, పచ్చటి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించి ఊరేగింపు నిర్వహించారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత చివరి రోజు రాజరాజేశ్వరిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చీరలను వేలం వేసి అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు రేగు నాగరాజు, రేగు ఉపేందర్, ఆలేటి నాగరాజు, రేగు శ్రీశైలం, భూమండ్ల శివకుమార్, వడ్డెబోయిన శ్రీధర్, భూమండ్ల వీరమల్లయ్య, బాల్ద నర్సింహులు, ఆలేటి ఉమేష్, రేగు నర్సింహులు, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత శోభా యాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో, బ్యాండ్ మేళాలతో, కోలాట బృందాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామాల్లోని చెరువులలో నిమజ్జనం చేశారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో.. బండకొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దుర్గామాతల వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. అనంతరం అమ్మ వారి శోభా యాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, మాజీ ఎంపీటీసీ పొన్నగాని నరేష్, నారాయణ, సునీల్‌రెడ్డి, రాములు, ఎర్రయ్య, విష్ణు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : దుర్గామాతను ఊరేగిస్తున్న నిర్వాహకులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం , వావిళ్ల పల్లి గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత శోభాయాత్రను ఆదివారం వైభవంగా నిర్వహించారు. దుర్గాదేవికి మహిళలు వడిబియ్యం పోసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేపతి శ్రీనివాస్, గజవెళ్ళి భాస్కర్, బెలిదె చంద్రశేఖర్, పసుల లక్ష్మయ్య, బోడపట్ల భాస్కర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, వెన్‌రెడ్డి సుభాష్‌రెడ్డి, రమేష్, తండ నర్సింహ, బెలిదె సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్రలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై అమ్మవారిని ఊరేగించారు.

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని పోచంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్‌లో ఆదివారం దుర్గాదేవి శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, తడక రమేశ్, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సూరెపల్లి రమేశ్, పాండు ఉన్నారు.

ఊరూరా విజయదశమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శనివారం దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయుధ పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టుకు పూ జలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరి : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



ఆత్మకూరు(ఎం): దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



చౌటుప్పల్ : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు



మోత్కూరులో..



రామన్నపేట : జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



వలిగొండలో ..



రాజాపేట : రఘునాథపురంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



చౌటుప్పల్ : రావణాసురవధ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు



మోటకొండూర్: మాటూర్‌లో ..



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



రామన్నపేట: వెల్లంకిలో..



చౌటుప్పల్ : విద్యానగర్ కాలనీలో..



అడ్డగూడూరులో..



మోత్కూరు : దసరా వేడుకల్లో పాల్గొన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు



భువనగిరి : బస్వాపురంలో..

ఆరుబయటే మధ్యాహ్న భోజనాలు

- జెడ్పీ ఉన్నత పాఠశాలలో రెండేళ్లవుతున్నా పూర్తికాని డైనింగ్ హాల్
- బిల్లులు రాకపోవడంతో నిలిచిన పనులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో చేపట్టిన భోజనశాల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. గత ప్రభుత్వం మన ఊరు–మన బడి పథకం కింద పాఠశాలలో డైనింగ్‌హాల్ నిర్మాణం కోసం రూ. 13.80క్షలు మంజూరు చేసింది. జెడ్పీటీసీ నిధుల నుంచి మరో రూ. 4 లక్షలు మంజూరయ్యాయి. దీంతో 2022లో భోజనశాల నిర్మాణ పనులను అప్పటి నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణ పనులు చేపట్టి రెండేళ్లవుతున్న ఇంకా భవన నిర్మాణ పనులు పూర్తి కాలేదు. చేసిన పనికి బిల్లులు రాకపోవడంతోనే సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు సమాచారం. అ యితే భోజనశాల భవన నిర్మాణం పూర్తికాకుండానే ఈ ఏడాది జనవరి 29న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య డైనింగ్‌హాల్ ప్రారంభించడం గమనార్హం.



అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్

విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే పాఠశాలలో విద్యార్థులు కూర్చొని భోజనం చేయడానికి భోజనశాల లేకపోవడంతో విద్యార్థులు ఎండైనా, వానైనా ఆరుబయట చెట్టు నీడల్లో కూర్చొని భోజనాలు చేయాల్సి వస్తుంది. వర్షాకాలంలో వర్షానికి తడుస్తూ వంట గదిలో క్యూ లైన్‌లో నిలబడి భోజనాలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైఆన సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భోజనశాల నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

ఒక్క రూపాయి రాలేదు.



డైనింగ్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరైన సమయంలో ఎస్ఎంసీ చైర్మన్‌గా ఉండడంతో ని ర్మాణ పనులు చేపట్టాను. రూ. 12లక్షల అప్పు తెచ్చి చేసిన ప నులకు ఒక్క రూపాయి కూడా రాలేదు. చేసిన పనికి బిల్లులు చెల్లిస్తే మిగతా పనులు పూర్తి చేస్తాను.

– కోరె వీరప్ప, ఎస్ఎంసీ మాజీ చైర్మన్

అధికారుల దృష్టికి తీసుకెళ్లా



పాఠశాలలో చేపట్టిన డైనింగ్ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉంది. చేసిన పనికి బిల్లు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను.

– కొత్త మహదేవరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంఈఓ

కొన్ని పనులు చేయాల్సి ఉంది

గత ప్రభుత్వంలో నిధులు మంజూరయ్యాయి. చేసిన పనులకు బిల్లు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. నిధులు మంజూరైతే మిగిలిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం.

– ధనలక్ష్మి, మన ఊరు –మన బడి పనుల ఏఈ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ: మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1988–89 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. దసరా సందర్భంగా ఒకరికొకరు జమ్మి ఇచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అయిటిపాముల ప్రభాకర్, గంజి చండీప్రసాద్, రాచకొండ కిష్టయ్య, కొండూరు భాస్కర్, పైల మహేందర్‌రెడ్డి, బొక్క మంగారెడ్డి, చెరుకు జంగయ్య, సూర్యనారాయణ, కే. జంగయ్య, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, బాశెట్టి శ్రీధర్, దొంతస్వామి, ఎమ్మె బాలరాజ్, మార్గ భగవంతు, కూర రవి పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ, విద్యా శాఖ మంత్రులను నియమించాలి

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమం , విద్యా శాఖ మంత్రులను నియమించాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలవ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గురుకులాలు, వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. మెస్‌చార్జీలను రూ.4వేలకు పెంచడంతో పాటు బకాయిలను విడుదల చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వివిధ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 22న వరంగల్‌లో నిర్వహించే విద్యార్థి యుద్ధ భేరి మహాసభను జయప్రదం చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు మచ్చ సుధాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.